కలం
ప్రజల గళం...
kalamdaily.com
Follow on: Kalamtelugu
ఆదివారం ● 05-04-2026
పేజీలు: 4

360° SINGLE TOPIC
గల్ఫ్ టూరిజం



# ఎడారి వెలుగులను కమ్మిన చీకటి

## గల్ఫ్ టూరిజానికి వార్ సెగ

- నిర్మానుష్యంగా బుర్జ్ ఖలీఫా సహా పర్యాటక ప్రాంతాలు
- 50 శాతం పడిపోయిన టూరిస్టుల తాకిడి
- రోజుకు రూ. 5వేల కోట్లకు పైగా నష్టం
- కనిపించని బాలీవుడ్, టాలీవుడ్ షూటింగ్స్
- గల్ఫ్ టూర్లను రద్దు చేసుకున్న ఇండియన్ పొలిటికల్ లీడర్స్, బిలియనీర్స్


మొన్నటి దాకా ప్రపంచ పర్యాటకులతో కిటికిటలాడిన గల్ఫ్ దేశాలు.. ఇప్పుడు యుద్ధ భయంతో వెలవెలబోతున్నాయి. ఎడారిలో అద్భుత కట్టడాలు, సముద్ర గర్భంలో కృత్రిమ ద్వీపాలు, ఆధ్యాత్మిక శిఖరాలన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. 2025లో రూ.15.34 లక్షల కోట్ల రికార్డు ఆదాయాన్ని గడించిన గల్ఫ్ దేశాల ఆర్థిక వ్యవస్థను ఇరాన్ వార్ కుదేలు చేసింది. నిరంతరం యుద్ధ భయం.. ఎప్పుడు ఏ క్షిపణి దూసుకొస్తుందో తెలియని ఆందోళనతో పర్యాటకులు ఆ వైపు చూడటం లేదు. ఎక్కడ చూసినా వార్ కారణంగా శిథిలమైన భవనాలు.. బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న స్థానికులే కనిపిస్తున్నారు.

దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫా, సౌదీలోని మక్కా, ఒమన్‌లోని మస్కట్.. ఇలా కీలక టూరిజం స్పాట్లను వార్ సెగ అతలాకుతలం చేస్తున్నది. ప్రపంచంలోనే ఎత్తైన బుర్జ్ ఖలీఫాలో సందర్శకుల తాకిడి 50 శాతం డౌన్ అయింది. సౌదీ అరేబియా అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే అల్-ఉలా చారిత్రక కేంద్రం వద్ద టూరిస్టులు మచ్చుకైనా కనిపించడం లేదు. బాలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలు షూటింగ్ కోసం ఎక్కువగా దుబాయ్‌కు వెళ్తుంటాయి. నెల రోజుల నుంచి ఒక్క ఇండియన్ మూవీ కూడా అక్కడ షూటింగ్ జరుపుకోవడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దుబాయ్‌లో ప్రస్తుతం 90 శాతం షూటింగ్‌లు నిలిచిపోయాయి. గల్ఫ్ దేశాలను భారత్ నుంచి పొలిటికల్ లీడర్స్, బిలియనీర్స్ రెగ్యులర్‌గా విజిట్ చేస్తుంటారు. ఫ్యామిలీస్‌తో కలిసి అలా తిరిగి వస్తుంటారు. తెలంగాణ నుంచే ఏటా గల్ఫ్ వెళ్లే పర్యాటకుల సంఖ్య 15 లక్షలు. కానీ, ఇప్పుడు వార్ కారణంగా వాళ్లు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి టూరిజానికి దుబాయ్ ప్రభుత్వం రూ.2,530 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. అది ఎంత వరకు పూర్వవైభవాన్ని తెస్తుందన్నది ప్రశ్నార్థకం. వార్‌తో ప్రత్యక్షంగా సంబంధం లేకపోయినప్పటికి ఇరాన్ దాడులతో గల్ఫ్ దేశాలు వణికిపోతున్నాయి. అక్కడి టూరిజంపై కలం 360 డిగ్రీస్ ప్రత్యేక కథనం...

- సెంట్రల్ డెస్క్, కలం


దుబాయ్

2025లో రూ.15 లక్షల కోట్ల ఆదాయంతో స్వర్ణ యుగాన్ని ఆస్వాదించిన గల్ఫ్ దేశాలు. నేడు రోజుకు రూ.5,580 కోట్ల లాస్. సౌదీ అరేబియాకు సవాల్‌గా మారిన విజన్ 2030. జనవరితో పోలిస్తే 42 శాతానికి పడిపోయిన సందర్శకుల తాకిడి. ఈ ఏడాది జనవరిలో దుబాయ్‌ను సందర్శించిన 19.2 లక్షల పర్యాటకులు.. మార్చి నాటికి 10 లక్షలకు డౌన్. ఇరాన్-అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు వెస్ట్ ఆసియా భౌగోళిక రాజకీయాలను మార్చడమే కాకుండా, ప్రపంచ పర్యాటక రంగంలో కీలకమైన గల్ఫ్ దేశాల ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. నిరంతరం యుద్ధ మేఘాలు కమ్ముకుని ఉండటం, ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని అనిశ్చితి పర్యాటకుల్లో తీవ్ర భయాందోళనలను రేకెత్తిస్తోంది. ఫలితంగా, ప్రపంచవ్యాప్తంగా పర్యాటకానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే దుబాయ్, దోహా, రియాద్ వంటి నగరాలు ప్రస్తుతం పర్యాటకులు లేక వెలవెలబోతున్నాయి.


సౌదీలోని మక్కా


షేక్ జాయెద్ గ్రాండ్ మసీదు

## యూఏఈ

పర్యాటక రంగంలో గల్ఫ్ దేశాల్లోనే యూఏఈ అగ్ర స్థానంలో ఉంది. ముఖ్యంగా దుబాయ్, అబుదాబి నగరాలు ప్రపంచ పర్యాటకులకు స్వర్గధామాలుగా నిలుస్తున్నాయి.

- **బుర్జ్ ఖలీఫా (దుబాయ్):** ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం
- **పామ్ జుమేరా:** సముద్రంలో నిర్మించిన అద్భుతమైన కృత్రిమ ద్వీపం
- **షేక్ జాయెద్ గ్రాండ్ మసీదు (అబుదాబి):** అత్యంత విలాసవంతమైన, నిర్మాణ శైలిపరంగా అద్భుతమైన మసీదు.
- **మ్యూజియం ఆఫ్ ది ఫ్యూచర్:** భవిష్యత్తు సాంకేతికతను ప్రదర్శించే సరికొత్త కట్టడం.


అల్-ఉలా

## సౌదీ అరేబియా

ఇటీవలి కాలంలో పర్యాటక రంగానికి సౌదీ అరేబియా పెద్దపీట వేస్తోంది. ఆధ్యాత్మిక పర్యాటకంతో పాటు చారిత్రక ప్రదేశాలకు ఇది ప్రసిద్ధి.

- **మక్కా మదీనా:** ముస్లింల అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రాలు.
- **అల్-ఉలా:** పురాతన నాబాటియన్ నాగరికతకు చెందిన చారిత్రక కట్టడాలు (హెగ్రా).
- **రియాద్ బౌలేవార్డ్:** ఆధునిక వినోద కేంద్రం.
- **రెడ్ సీ ప్రాజెక్ట్:** సముద్ర తీర వినోద పర్యాటకం.


సౌక్ వాకిఫ్

## ఖతార్

2022 ఫిఫా వరల్డ్ కప్ తర్వాత ఖతార్ పర్యాటక రంగం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.

- **మ్యూజియం ఆఫ్ ఇస్లామిక్ ఆర్ట్:** ఇస్లామిక్ కళాఖండాల అతిపెద్ద సేకరణ.
- **సౌక్ వాకిఫ్:** సాంప్రదాయ అరబిక్ మార్కెట్.
- **ది పర్ల్-ఖతార్:** విలాసవంతమైన నివాసాలు, షాపింగ్ మాల్స్‌తో కూడిన ద్వీపం.
- **కటారా కల్చరల్ విలేజ్:** సంస్కృతి, కళల వేదిక.


వాడీ షాబ్

## ఒమన్

ప్రకృతి సౌందర్యానికి, పర్వతాలకు, సముద్ర తీరాలకు ఒమన్ పెట్టింది పేరు.

- **మస్కట్:** రాజధాని నగరంలోని సుల్తాన్ ఖాబూస్ గ్రాండ్ మసీదు.
- **జబల్ అఖ్దర్:** పచ్చని పర్వత ప్రాంతం.
- **వాడీ షాబ్:** అద్భుతమైన నీటి గుంటలు, ట్రెక్కింగ్‌కు అనువైన ప్రాంతం.
- **ముసందమ్ పెనిన్సులా:** సముద్ర ప్రయాణాలకు ప్రసిద్ధి.


కువైట్ టవర్స్

## కువైట్

ఆధునికత అరబ్ సంప్రదాయాల కలయిక ఇక్కడ కనిపిస్తుంది.

- **కువైట్ టవర్స్:** దేశ చిహ్నంగా నిలిచే మూడు ప్రధాన టవర్లు.
- **ది అవెన్యూస్ మాల్:** గల్ఫ్ ప్రాంతంలోనే అతిపెద్ద షాపింగ్ మాల్స్‌లో ఒకటి.
- **ముబారకియా సౌక్:** పాతకాలపు మార్కెట్ అనుభూతిని ఇచ్చే ప్రదేశం.


బహ్రెయిన్ ఫోర్ట్

## బహ్రెయిన్

ఇది ద్వీప దేశం కావడం వల్ల తీరప్రాంత వినోదానికి ప్రసిద్ధి.

- **బహ్రెయిన్ ఫోర్ట్ (ఖలాత్ అల్ బహ్రెయిన్):** యునెస్కో గుర్తించిన చారిత్రక కోట.
- **బహ్రెయిన్ ఇంటర్నేషనల్ సర్క్యూట్:** ఫార్ములా 1 రేసింగ్ ప్రియులకు ఇష్టమైన ప్రదేశం.



## ఒకప్పుడు రద్దీ.. ఇప్పుడు వెలవెల

**సౌదీ మినిస్ట్రీ ఆఫ్ టూరిజం, యూఎన్ టూరిజం, వరల్డ్ బ్యాంక్ నివేదికల ఆధారంగా 2024 నుంచి 2026 వరకు గల్ఫ్ దేశాలకు వచ్చిన దేశీయ, ఫారిన్ పర్యాటకుల గణాంకాలు..**

- దుబాయ్.. గల్ఫ్ ప్రాంతంలోనే అత్యధిక పర్యాటకులు సందర్శించే నగరం. 2024లో 1.71 కోట్ల మంది సందర్శన. 2025లో 1.85 కోట్ల మంది. 2026 జనవరిలో 19.2 లక్షల మంది, ఫిబ్రవరిలో 14.5 లక్షల మంది, మార్చిలో 11.8 లక్షల మంది దేశీయ, ఫారిన్ పర్యాటకులు సందర్శించారు. జనవరితో పోలిస్తే.. మార్చిలో 25 శాతం టూరిజం డౌన్.
- ఆధ్యాత్మిక, వినోద పర్యాటకానికి సౌదీ అరేబియా కేరాఫ్ అడ్రస్. 2024లో 11.6 కోట్ల మంది సందర్శన. 2025లో దాదాపు 12.5 కోట్ల మందిపైనే. ముఖ్యంగా రియాద్ సీజన్, అల్-ఉలా పర్యాటకానికి మంచి ఆదరణ లభించింది. 2026 జనవరిలో 28.2 లక్షల మంది, ఫిబ్రవరిలో 19.8 లక్షల మంది, మార్చిలో 16.2 లక్షల మంది సందర్శన. యుద్ధ భయంతో విమాన సర్వీసులు రద్దవడంతో జనవరితో పోలిస్తే మార్చిలో టూరిజం సెక్టార్ 42.5 శాతం డౌన్.
- ఖతార్‌ను 2024లో 45 లక్షల మంది సందర్శించారు. 2025లో 49 లక్షలకు పెరిగిన పర్యాటకుల సంఖ్య. ఫిఫా వరల్డ్ కప్ తర్వాత పెరిగిన పర్యాటకుల తాకిడి. మౌలిక సదుపాయాల కారణంగా స్థిరమైన వృద్ధి. 2026 జనవరిలో 6.4 లక్షల మంది, ఫిబ్రవరిలో 4.1 లక్షల మంది పర్యటన. మార్చిలో 3.1 లక్షలకు పడిపోయిన పర్యాటకుల తాకిడి. తీవ్రంగా దెబ్బతిన్న హబ్ ట్రాన్సిట్ టూరిజం. జనవరితో పోలిస్తే మార్చిలో 51.56 శాతం డౌన్.
- ఒమన్.. ప్రకృతి సౌందర్యానికి, పర్వతాలు, సముద్ర తీరాలకు పెట్టింది పేరు. 2024లో 40 లక్షల మంది, 2025లో 39 లక్షల దేశీయ, ఫారిన్ టూరిస్టుల తాకిడి. టూరిజం సెక్టార్‌లో పెట్టుబడులు పెరిగినా.. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి కారణంగా తగ్గిన పర్యాటకుల సందర్శన. 2026 జనవరిలో 4.8 లక్షలు, ఫిబ్రవరిలో 3.1 లక్షలకు తగ్గిన టూరిస్టులు. వార్ ఎఫెక్ట్ కారణంగా.. మార్చిలో 2.5 లక్షలకు పరిమితం. జనవరితో పోలిస్తే.. మార్చిలో 48 శాతం డౌన్.
- బహ్రెయిన్.. చిన్నపాటి ద్వీపకల్పం. 2024లో 1.2 కోట్ల మంది పర్యాటకుల తాకిడి. 2023తో పోలిస్తే 25 శాతం అప్. 2025లో 1.3 కోట్లకు పెరిగిన సందర్శకులు. పర్యాటక రంగం నుంచి వచ్చే ఆదాయం జీడీపీలో 7 శాతానికి చేరింది. జనవరిలో ఏకంగా 11.5 లక్షలకు పడిపోయిన సందర్శకులు. ఫిబ్రవరిలో 8.2 లక్షలు, మార్చిలో 6.5 లక్షల పర్యాటకులు. జనవరితో పోలిస్తే మార్చిలో 43.5 శాతం డౌన్.
- గల్ఫ్ దేశాల్లో కువైట్ పర్యాటక రంగం ఇతర దేశాల కంటే నెమ్మదిగా ఉన్నప్పటికీ, ఇటీవలి కాలంలో వృద్ధి దిశగా అడుగులు వేసింది. 2024లో 25 లక్షల మంది సందర్శిస్తే.. 2025 నాటికి 27 లక్షలకు పెరిగింది. కొత్త పర్యాటక ప్రాజెక్టులు, మాల్స్ పర్యాటకులను ఆకర్షించాయి. 2026 జనవరిలో ఏకంగా 2.8 లక్షలకు, ఆ తర్వాత ఫిబ్రవరిలో 1.9 లక్షలకు తగ్గింది. మార్చిలో 1.4 లక్షల మంది పర్యాటకుల సందర్శన. జనవరితో పోలిస్తే మార్చిలో 50 శాతం డౌన్.

## పెట్టుబడులకు సవాల్

- 2024, 2025లో గల్ఫ్ దేశాలు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పర్యాటక ప్రాంతాలుగా నిలిచాయి. అయితే, 2026 ఫిబ్రవరి చివరలో ప్రారంభమైన యుద్ధ వాతావరణం.. ఈ వృద్ధిని అడ్డుకున్నది. యుద్ధం గనుక ఇంకా 1 నుంచి 3 వారాలు కొనసాగితే అంతర్జాతీయ పర్యాటకుల రాక ఇంకా 11% తగ్గుతుందని యూఎన్ టూరిజం నివేదిక వెల్లడించింది. అదే 2 నెలల పాటు కొనసాగితే మరో 27% మేర పతనం సంభవిస్తుందని వార్నింగ్.
- వరల్డ్ బ్యాంక్ అండ్ ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ నివేదిక ప్రకారం.. గల్ఫ్ దేశాలు 2026లో టూరిజం సెక్టార్‌లో సుమారు రూ.5 లక్షల కోట్ల వరకు నష్టపోయే అవకాశం.
- 'విజన్ 2030'లో భాగంగా సౌదీ ప్రభుత్వం పర్యాటక రంగంపై పెట్టిన భారీ పెట్టుబడులకు యుద్ధం ఒక సవాల్. ముఖ్యంగా వినోద, లగ్జరీ పర్యాటక రంగాల్లో 40% బుకింగ్స్ రద్దు అయినట్లు సౌదీ మినిస్ట్రీ ఆఫ్ టూరిజం ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి.
- ప్రపంచవ్యాప్త అంతర్జాతీయ ట్రాన్సిట్ ప్రయాణాల్లో 14% వాటా కలిగిన దుబాయ్, దోహా వంటి విమానాశ్రయాలు ప్రస్తుతం విమానాల రద్దు, దారి మళ్లింపులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

## టూరిజం ఆదాయం ఢమాల్

- యుద్ధానికి ముందు (2024-2025లో) గల్ఫ్ దేశాల పర్యాటక రంగం స్వర్ణయుగాన్ని అనుభవించింది. 2025లో టూరిజం సెక్టార్ ద్వారా గల్ఫ్ దేశాలు రూ.15.34 లక్షల కోట్లు సంపాదించాయి. అంటే రోజుకు రూ.4,204 కోట్లు. దేశాల వారీగా చూసుకుంటే.. సౌదీ అరేబియాకు రూ.6.72 లక్షల కోట్లు (రోజుకు రూ.2,060 కోట్లు), యూఏఈకు రూ.5.81 లక్షల కోట్ల (రూ.1,78కోట్లు) ఇన్కమ్ వచ్చింది. ఖతార్‌కు రూ.70వేల కోట్లు (రోజుకు రూ.216 కోట్లు), కువైట్, ఒమన్, బెహ్రెయిన్ దేశాలకు 2025లో రూ.45,650 కోట్లు (రోజుకు రూ.148 కోట్లు) ఆదాయం వచ్చింది.
- 2025లో సౌదీ అరేబియా 12.2 కోట్ల మంది సందర్శకులను ఆకర్షించిందని మంత్రి అహ్మద్ అల్-ఖతీబ్ ధృవీకరించారు. పర్యాటక రంగం ద్వారా వచ్చిన ఆదాయం రూ.6.72 లక్షల కోట్లకు చేరిందని, ఇది 2024తో పోలిస్తే 6% అధికమని తెలిపారు.
- వరల్డ్ ట్రావెల్ అండ్ టూరిజం కౌన్సిల్ ప్రకారం.. 2025లో గల్ఫ్ దేశాల జీడీపీలో పర్యాటక రంగం వాటా సగటున 10% నుంచి 14%కి పెరిగింది. ఇది ఈ ప్రాంత చరిత్రలోనే అత్యధికం.
- యూఎన్ టూరిజం నివేదిక ప్రకారం.. 2025లో తొలి ఆరు నెలల్లోనే మిడిల్ ఈస్ట్.. ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న పర్యాటక మార్కెట్‌గా నిలిచింది. 2019తో పోలిస్తే 29% అధికం.
- డబ్ల్యూటీటీసీ నివేదిక ప్రకారం.. 2025లో రోజుకు రూ.4,204 కోట్ల సంపాదన. యుద్ధం కారణంగా రోజుకు సుమారు రూ.5,580 కోట్ల నష్టం (డైరెక్ట్, ఇండైరెక్ట్).



## మౌలిక సదుపాయాలపై దాడులు

ఇరాన్, అమెరికా మధ్య ఘర్షణలో భాగంగా ఇరాన్ ప్రయోగించిన మిసైళ్లు, డ్రోన్ల దాడితో గల్ఫ్ ప్రాంతంలోని కీలకమైన మౌలిక సదుపాయాలు, ఇంధన, పర్యాటక రంగాలు దెబ్బతిన్నాయి. మార్చి 18న ఖతార్‌లోని రాస్ లఫాన్స్‌పై ఇరాన్ దాడి చేయడంతో దెబ్బతిన్న అతిపెద్ద గ్యాస్ మౌలిక సదుపాయాలు. దేశ గ్యాస్ ఉత్పత్తి సామర్థ్యం 17 శాతం నుంచి 20 శాతం డౌన్.

- ఇరాన్ ప్రయోగించిన క్రూయిజ్ మిసైళ్ల వల్ల ఫుజైరాలోని చమురు నిల్వ కేంద్రాలు పాక్షికంగా ధ్వంసం. అంతర్జాతీయ చమురు సరఫరాపై ప్రభావం.
- అరామ్‌కోకు చెందిన కొన్ని కీలక పంపింగ్ స్టేషన్లపై క్షిపణి దాడులు. చమురు ఎగుమతుల్లో స్వల్ప అంతరాయం.
- దుబాయ్, దోహా విమానాశ్రయాల రన్‌వేల సమీపంలో దాడులు జరగకపోయినా.. భద్రతా కారణాల దృష్ట్యా దెబ్బతిన్న నావిగేషన్ వ్యవస్థలు, రాడార్ కేంద్రాలు.
- డిజిటల్, రాడార్ సిస్టమ్‌ను పునరుద్ధరించాలంటే నెల టైమ్. చమురు, గ్యాస్ ప్లాంట్ల పునర్ నిర్మాణానికి ఏడాది సమయం. పర్యాటక కట్టడాలు, హోటల్స్, రిసార్టుల పునరుద్ధరణకు 6 నెలల సమయం. పూర్తిగా కూలిపోయిన కట్టడాలు మళ్లీ నిర్మించేందుకు 3 ఏండ్ల టైమ్.
- 2025 నాటి ఇన్‌కమ్ రేంజ్‌కు చేరుకోవాలంటే 2027 వరకు సమయం పడుతుంది.

kalamdaily.com
Follow on: Kalamtelugu




## సినిమా షూటింగ్స్‌కు బ్రేక్!


దుబాయ్, ఇతర గల్ఫ్ దేశాలు టాలీవుడ్‌కు అత్యంత ఇష్టమైన షూటింగ్ లొకేషన్లు. అయితే, ప్రస్తుతం ఇరాన్-అమెరికా యుద్ధ ఉద్రిక్తతలతో దుబాయ్‌లో సినిమా షూటింగ్‌లు దాదాపు 90% నిలిచిపోయాయి. సౌదీ మినిస్ట్రీ ఆఫ్ టూరిజం, దుబాయ్ ఫిల్మ్ అండ్ టీవీ కమిషన్ (డీఎఫ్టీసీ) తాజా నివేదికల ప్రకారం.. భద్రతా కారణాల దృష్ట్యా విదేశీ షూటింగ్‌లకు అనుమతులు తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలుస్తున్నది.

- టాలీవుడ్‌లో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇద్దరు అగ్ర హీరోల సినిమాలు (ఒకటి యాక్షన్ ఎంటర్టైనర్, మరొకటి పీరియడ్ డ్రామా) మార్చి, ఏప్రిల్ నెలల్లో దుబాయ్, అబుదాబిలో కీలక షెడ్యూల్స్ జరపాల్సి ఉంది. కానీ, యుద్ధ వాతావరణం వల్ల ఆ షూటింగ్‌లు రద్దయ్యాయి.
- దుబాయ్, ఒమన్‌లో ప్లాన్ చేసిన సాంగ్స్, యాక్షన్ సీక్వెన్స్‌లను ఇప్పుడు యూరోప్ (హంగేరీ, పోలాండ్) లేదా హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో సెట్స్ వేసి చిత్రీకరించాలని నిర్మాతలు నిర్ణయించుకున్నారు.
- యుద్ధం వల్ల విమాన టికెట్ల ధరలు 40% పెరగడం, హోటల్ బుకింగ్స్‌లో అనిశ్చితి ఉండటంతో నిర్మాతలు రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడటం లేదు. సినిమాల షెడ్యూల్ రద్దు కావడంతో నిర్మాతలకు సుమారు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు అదనపు భారం పడుతోందని ఫిల్మ్ నగర్ టాక్.

### తెలంగాణ నుంచి ఏటా 15 లక్షల మంది..

- తెలంగాణ నుంచి అందులోనూ హైదరాబాద్ వంటి నగరాల నుంచి ధనికులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలకు దుబాయ్ అనేది ఒక వీకెండ్ డెస్టినేషన్. అక్కడ నెలకొన్న ఉద్రిక్తతలు.. వారి పర్యటనలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి.
- భారత్ నుంచి ఏటా 1 కోటి మంది పర్యాటకులు గల్ఫ్ దేశాలకు వెళ్తుంటారు. ఇందులో దుబాయ్ వాటానే దాదాపు 30 లక్షలు.
- కేవలం తెలంగాణ నుంచి ఏటా సుమారు 15 లక్షల మంది గల్ఫ్‌ను సందర్శించి వస్తుంటారు. ఇందులో 6 లక్షల మంది కేవలం దుబాయ్, అబుదాబి వంటి నగరాలను వినోదం, వ్యాపారం కోసం సందర్శిస్తారు. మిగిలిన వారు ఆధ్యాత్మిక యాత్రలు (హజ్, ఉమ్రా), ఫ్యామిలీ విజిట్స్ కోసం వెళ్తుంటారు. ప్రస్తుతం యుద్ధం కారణంగా చాలామంది టూర్లను రద్దు చేసుకున్నారు.

## ఇరాన్ దాడులతో రూ.2 లక్షల కోట్ల ఆస్తి నష్టం



ఇరాన్ మిస్సైల్స్ దాడిలో దెబ్బతిన్న దుబాయ్‌లోని ఓ హోటల్

వరల్డ్ బ్యాంక్, ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం.. ఇరాన్ దాడులతో గల్ఫ్ దేశాలు భారీగా నష్టపోయాయి. మౌలిక సదుపాయాల ధ్వంసంతో రూ.2 లక్షల కోట్ల ఆస్తి నష్టం. మార్చి 2026 నాటికి పర్యాటక రంగం ద్వారా వచ్చే ఆదాయం డౌన్. రోజుకు రూ.5,580 కోట్ల నష్టం. యుద్ధంతో 2026లో గల్ఫ్ దేశాల మొత్తం జీడీపీ వృద్ధి రేటు 2 శాతం డౌన్ అవుతుందని ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ హెచ్చరిక.

### ఇప్పుడున్న పరిస్థితి

- దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫాలో సందర్శకులకు అనుమతి ఉన్నా.. అంతర్జాతీయ పర్యాటకులు 50 శాతం తగ్గారు. వార్ ఎఫెక్ట్ ఇప్పుడు మీడియంగానే ఉన్నది.
- సౌదీలోని అల్ ఉలాపై ఎఫెక్ట్. యుద్ధ భయంతో తగ్గిన వెస్ట్రన్ కంట్రీస్ పర్యాటకుల తాకిడి. చాలా మంది పర్యటనలు వాయిదా.
- మక్కా అండ్ మదీనా.. ఆధ్యాత్మిక పర్యాటకం కొనసాగుతున్నా.. విమాన ప్రయాణ ఖర్చులు పెరగడంతో సందర్శకులు తగ్గారు.
- ఒమన్‌లోని రిసార్టులు ఇరాన్‌కు దగ్గరగా ఉన్నాయి. దీంతో రిసార్టులు అన్నీ వెలవెలబోతున్నాయి.

## స్పెషల్ ప్యాకేజీ పునర్వైభవం తెచ్చేనా..



- ఇరాన్ వార్‌తో దెబ్బతిన్న టూరిజాన్ని ఆదుకునేందుకు మార్చి 30న రూ.2,530 కోట్ల ప్యాకేజీని దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ షేక్ హమ్దాన్ ప్రకటించారు. ఏప్రిల్ 1 నుంచి ఇది అమల్లోకి వస్తుంది. హోటళ్లు కట్టాల్సిన టూరిజం దిర్హామ్ (పర్యాటకులు హోటల్‌లో స్టే చేసినందుకు కట్టే ఫీజు) ఇతర అమ్మకపు ఫీజులను 3 నెలల పాటు వాయిదా వేశారు. క్రౌన్ ప్రిన్స్ ప్రకటించిన ఈ స్పెషల్ ప్యాకేజీ పర్యాటక రంగానికి పూర్వవైభవం తెస్తుందా అనేది ప్రశ్నార్థకమే.
- కోవిడ్ టైమ్‌లో ఇలాగే రూ.15,770 కోట్ల ప్యాకేజీని ప్రకటించిన దుబాయ్. నాడు వేగంగా కోలుకున్న ఆర్థిక వ్యవస్థ.
- వ్యాపారుల వద్ద లిక్విడిటీ పెంచేందుకు ప్రభుత్వ ఫీజుల చెల్లింపు గడువు తాజాగా పెంపు. దిగుమతి-ఎగుమతి చేసే కంపెనీలకు కస్టమ్స్ గడువును 30 రోజుల నుంచి 90 రోజులకు పెంపు. ఇది హోటళ్లకు కావాల్సిన విదేశీ వస్తువుల సరఫరాకు పాజిటివ్.
- దుబాయ్ ప్రభుత్వం తీసుకున్న ప్యాకేజీ నిర్ణయం.. టూరిజం రంగం కుప్పకూలకుండా కాపాడుతుంది. కానీ, పర్యాటకులు వెంటనే పెరగడానికి ఇది సరిపోదు. యుద్ధం ఎప్పుడు ఆగుతుందో తెలియని సిట్యువేషన్. ఇప్పట్లో పర్యాటకులు వచ్చే అవకాశం లేదు. పర్యాటకులు రావాలంటే రాయితీలు మాత్రమే సరిపోవు. అక్కడ భద్రత ఉందనే నమ్మకం కలగాలి.
- సాధారణంగా వింటర్ సీజన్‌లో గల్ఫ్ దేశాలకు పర్యాటకులు తాకిడి ఎక్కువగా ఉంటుంది. యుద్ధం ఎఫెక్ట్ వచ్చే చలికాలంలో టూరిజంపైనా ప్రభావం చూపే అవకాశం ఉంది.

## హోటల్స్‌లో తగ్గిన ఆక్యుపెన్సీ

- యూఏఈపై ఇరాన్ 2,400కి పైగా మిస్సైల్స్, డ్రోన్ల ప్రయోగం. వాటిలో 90% కంటే ఎక్కువ అడ్డగింత. దుబాయ్‌లోని హోటళ్లు, నివాస ప్రాంతాలు, విమానాశ్రయం పరిసరాల్లో పడిన అవశేషాలు. ఇప్పటివరకు యూఏఈలో 11 మంది మృతి. 185 మందికి పైగా గాయాలు.
- హోటల్ రంగంపై కూడా ప్రభావం. సాధారణంగా ఉండే ఆక్యుపెన్సీతో పోలిస్తే ఇప్పుడు 15% నుంచి 20% మాత్రమే. కొంతమంది హోటళ్లు 50% వరకు ధరలు తగ్గించి ఆఫర్లు. కొన్ని హోటళ్లు తాత్కాలికంగా మూసివేత.
- ఉద్యోగులపై ప్రభావం. తగ్గిన విదేశీ వలస కార్మికుల పని గంటలు. ఫలితంగా జీతాల్లో కోత, అన్ పెయిడ్ లీవ్ ఇబ్బందులు. కొందరిలో ఉద్యోగం కోల్పోతామనే భయం.
- టూరిజం ఎకనామిక్స్ అంచనా ప్రకారం.. ఇలాగే యుద్ధం కొనసాగితే ఈ ఏడాది మిడిల్ ఈస్ట్‌కు 4 కోట్ల మంది వరకు తక్కువ వచ్చే చాన్స్. ఫలితంగా దీంతో 34 బిలియన్ డాలర్ల నుంచి రూ.4.15 లక్షల కోట్లు నష్టపోయే అవకాశం.

